క్లుప్తంగా

గ్రూప్‌- 3 ఫలితాల్లో 192వ ర్యాంకు


లక్ష్మీనారాయణ

గరిడేపల్లి : గ్రూప్‌- 3 పరీక్ష ఫలితాల్లో గరిడేపల్లి మండల పరిధిలోని కీత వారిగూడెం గ్రామానికి చెందిన కీతా లక్ష్మీనారాయణ 192వ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం ఆయన చౌటుప్పల్‌లో పోలీస్‌ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. లక్ష్మీనారాయణ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం


విద్యార్థినికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రమండలి సభ్యులు

కోదాడ : కోదాడ మండలంలోని కాపుగల్లుకు చెందిన ఇంజనీరింగ్‌ మూడవ సంవత్సరం పేద విద్యార్థిని బాలెబోయిన ఉమకు శుక్రవారం కోదాడ పబ్లిక్‌ క్లబ్‌ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాండురంగారావు మిత్రమండలి సభ్యులు రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్‌ అధ్యక్ష, కార్యదర్శులు గాయం పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాబు, పి.సత్యబాబు, రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావ్‌, ఓరుగంటి రవి, తీగల కరుణాకర్‌, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు, రవి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

మునగాల : మాస్టిన్‌ హక్కుల పోరాట సమితి మునగాల మండల కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు దర్శనం రాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా దర్శనం గోపి, ఉపాధ్యక్షుడిగా దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా నాగెల్లి వెంకన్న, కోశాధికారిగా నాగెల్లి శ్రీను, కార్యవర్గ సభ్యులుగా 20 మందిని ఎన్నుకున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కోయ శ్రీనివాసరావు -అరుణ దంపతుల కుమారుడు నందు ప్రసాద్‌ చౌదరి మొదటి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాథలు, వృద్ధులు, మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యలమంచలి శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి విజయ్‌కుమార్‌, కోయ భానుప్రసాద్‌, అయినాల ప్రభాకర్‌రావు, ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్‌ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

మేళ్లచెరువులో తిరునాళ్లు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో తిరుపతమ్మ దేవాలయంలో తిరునాళ్లు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. గురువారం రాత్రి శ్రీగోపయ్యసమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల కల్యాణం నిర్వహించారు. ఆలయం వద్ద విద్యుత్‌ ప్రభలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమ్మ గ్లోబల్‌ ఫెడరేషన్‌ అధ్యక్షుడు జెట్టి కుసుమకుమార్‌, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, నాయకులు బ్రహ్మం, ఎర్నేని వెంకటరత్నం, ముత్తవరపు పాడురంగారావు, రావెల సీతారామయ్య, హరిబాబు, వెంకటేశ్వరరావు, సురేష్‌, కల్యాణ చక్రవర్తి, రామకృష్ణ, సురేష్‌, అశోక్‌ భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


హోమంలో పాల్గొన్న భక్తులు

కోదాడరూరల్‌ : మండలంలోని తొగర్రాయిలో గల శ్రీసంతాన వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం దేవతాహ్వానం , మండప పూజ, భేరీ, హోమం, ధ్వజారోహణ నిర్వహించి సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదం అందజేశారు. రాత్రి ఎదుర్కోళ్లు, దివిటీ ఉత్సవం, స్వామి వారి కల్యాణ వేడుక నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ చైర్మన్‌ అమరనాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు, యాదా రమేష్‌, శ్రీనివాసరావు, అచ్యుతారాం, నారాయణరావు, సింగరయ్య, ఏడుకొండలు,భక్తులు ఉన్నారు.

ఆనందోత్సాహాలతో హోలి వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్‌ నియోజకవర్గాల్లో శుక్రవారం హోలి వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ఒకరిపైఒకరు రంగులు చల్లుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్‌


కోదాడ : కొమరబండలోని తేజ విద్యాలయంలో హోలీ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు


హుజూర్‌నగర్‌రూరల్‌ : మిట్టగూడెంలో..


హుజూర్‌నగర్‌రూరల్‌ : బూరుగడ్డలో..


నేరేడుచర్లలో..


మఠంపల్లి : దొనబండతండాలో హోలీ వేడుకల్లో గిరిజన యువకులు


చిలుకూరు : నారాయణపురంలో..


పాలకవీడులో హోలీ ఆడుతున్న మహిళలు


మఠంపల్లి : కిందితండాలో..


మఠంపల్లి : కల్యాణపల్లితండాలో..


మఠంపల్లి : భీల్యానాయక్‌తండాలో..


నడిగూడెంలో వేడుకల్లో పాల్గొన్న ఎస్‌ఐ అజయ్‌కుమార్‌, తదితరులు


మునగాల : కలకోవలో వేడుకల్లో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలు


మునగాలలో..


కోదాడ : రంగా థియేటర్‌ సెంటర్‌లో ..


మేళ్లచెరువు : రేవూరులో..


కోదాడరూరల్‌ : వేడుకల్లో పాల్గొన్న బీజేపీ మహిళా నాయకులు


హుజూర్‌నగర్‌లో..


కోదాడ బాలుర పాఠశాల వద్ద వేడుకలు జరుపుకుంటున్న క్రీడాకారులు


కోదాడ : తేజ టాలెంట్‌ స్కూల్‌లో..

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

మునగాల : మండలంలోని రేపాల విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున సబ్‌స్టేషన్‌ పరిధిలో గల విజయరాఘవపురం, కలకోవ, జగన్నాధపురం, సీతానగరం, నర్సింహులగూడెం గ్రామాలకు శనివారం సాయంత్రం 4గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయబడుతుందని మండల ట్రాన్స్‌కో ఏఈ వికాస్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయానికి విద్యుత్‌ అంతరాయం ఉంటుందని తెలిపారు.

భూమిలేని పేదలకు రూ.12 వేలు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌రూరల్‌ : జాబ్‌కార్డు కలిగి ఉండి భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్‌ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీల స్థితిగతులు తెలుసుకోవడనికి ఇంటింటి సర్వేను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నూతనంగా జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా జాబ్‌కార్డు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తంగేళ్ల గోపరాజు, ప్రజా సంఘాల నాయకులు నర్సింహాచారి, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, కనకయ్య, వీరబాబు, నరేష్‌, లచ్చయ్య, సూరమ్మ, సైదమ్మ, మోదాల్‌, రామనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పోరుబాటు

చిలుకూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరుబాటు నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి నాగాటి రాములు తెలిపారు. ఈమేరకు శుక్రవారం చిలుకూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో సర్వే చేసి మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23వ తేదీన చలో కలెక్టరేట్‌ నిర్వహించతలపెట్టిన్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్‌ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు లింగ మల్లయ్య, దొంగరి కోటేశ్వరరావు, వీరస్వామి, జయరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బోనస్‌ నగదు విడుదలపై హర్షం

కోదాడరూరల్‌ : కోదాడ పీఏసీఎస్‌ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన 20 వేల క్వింటాళ్ల సన్న ధాన్యానికి రూ.500 బోనస్‌ పూర్తి స్థాయిలో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సంఘం చైర్మన్‌ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం రైతులకు రావాల్సిన 20వేల క్వింటాళ్లకు రెండు, మూడు విడతల్లో వారి ఖాతాలో రూ.కోటి జమ చేసిందని, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని తెలిపారు.

వైభవోపేతం.. కల్యాణ మహోత్సవం


మోతెలో ఆలయానికి బోనాలతో తరలివస్తున్న మహిళలు


మునగాల : రేపాలలో ఎదుర్కోళ్లు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


హుజూర్‌నగర్‌ రూరల్‌ : స్వామివార్లకు తలంబ్రాలు పోస్తున్న గోపిరెడ్డి- రాధ దంపతులు

మునగాల : మండలంలోని రేపాల శివారులో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తొలుత డోలోత్సవం అటు పిమ్మట కల్యాణాన్ని నిర్వహించారు. మేడ్చెల్‌ డీసీపీ, మాధవరం గ్రామానికి చెందిన నంద్యాల కోటిరెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కల్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్‌ సారిక చిన రామయ్య యాదవ్‌, కమిటీ సభ్యులు,భక్తులు హాజరయ్యారు. 17వ తేదిన గాందోళి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్‌ చినరామయ్య తెలిపారు.

బరాఖత్‌గూడెం గట్టుపై..

మునగాల, నడిగూడెం మండలాల సరిహద్దులో విశాలమైన కొండపై రాతిగుహలో స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునగాల, నడిగూడెం మండలాలకు చెందిన సుమారు రెండువేల మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని వేపలసింగారంలో గల వ్యవసాయ పొలాల వద్ద స్వయంభుగా వేలిసిన శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మ కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, నిత్యాగ్నిహోత్రి, స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర సహస్రనామార్చన, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో భాగంగా మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి- రాధ, కదిర వెంకటరెడ్డి, చక్కెర వీరారెడ్డి దంపతులు పసుపు కుంకుమ, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదాన్ని రసరమ్యంగా రక్తికట్టించారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, మధుపర్కర పూజ, తదనంతరం మాంగళ్యధారణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు బోనాలు

మోతె : మండల కేంద్రంలో తిరుపతమ్మ- గోపయ్య స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో భాగంగా భక్తులు ప్రభ బండ్లు, బోనాలతో ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, ఆలయం వద్ద నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అయ్యప్ప దీక్షా ప్రచార కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి ప్యాకెట్లు అందజేశారు.

దాసారంలో..

నేరేడుచర్ల : మండలంలోని దాసారం గ్రామంలో శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలో ఎస్‌ఐ రవీందర్‌నాయక్‌ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రవీందర్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, కొండేటి వెంకట్‌రెడ్డి, కలింగరెడ్డి, పాపయ్య, రంగారెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవేంకట కనక దుర్గ దేవాలయంలో 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణాన్ని శుక్రవారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. తొలుత దేవాలయ అర్చకులు కందాళ ప్రశాంతచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన మోదుగు నిరంజన్‌రెడ్డి, దేవరం వెంకటరెడ్డి దంపతులు పీటలపై కూర్చొని కల్యాణాన్ని జరిపించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రెండువేల మందికి అన్నదానం నిర్వహించారు. భక్తులు హాజరై కల్యాణాన్ని తిలకించారు.

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌ అప్రజాస్వామికం

గరిడేపల్లి : సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని శాసన సభ బడ్జెట్‌ సమావేశాల నుంచి సస్పెన్షన్‌ చేయడం అప్రజాస్వామికమని గుగులోతు కృష్ణానాయక్‌ అన్నారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్‌ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పష్టమైన కారణం లేకుండా జగదీష్‌రెడ్డిపై వేటు వేయడం హేయమైన చర్య అని అన్నారు. జగదీష్‌రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది ప్రభుత్వ పిచ్చి ఆలోచన మాత్రమే అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్వారం పీఏసీఎస్‌ చైర్మన్‌ వీరంరెడ్డి శంభిరెడ్డి, కీత జ్యోతిరామారావు, రామ్‌ సైదులు, అబ్దుల్‌ నబీ, కడియం వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, వెంకన్న, భాస్కర్‌, ప్రసాద్‌, సైదిరెడ్డి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలకు విఘాతం

హుజూర్‌నగర్‌ : అసెంబ్లీ బడ్జెట్‌ సమావేశాల నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్‌రెడ్డిని సస్పెండ్‌ చేస్తూ స్పీకర్‌ నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించడమే అని మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్‌ నాయకుడు డాక్టర్‌ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. స్పీకర్‌ చర్యను నిరసిస్తూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో గవర్నర్‌ చేసిన ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను, కాంగ్రెస్‌ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ఎత్తి చూపుతున్న జగదీశ్‌ రెడ్డిని కుట్రపూరితంగానే రేవంత్‌ సర్కార్‌ సస్పెండ్‌ చేయించిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు డాక్టర్‌ కేఎల్‌ఎన్‌రెడ్డి, అబ్దుల్‌ నబీ, పల్లె నాగిరెడ్డి, గల్లా సైదులు, గుజ్జుల అంజిరెడ్డి, షేక్‌ అలీ, కీత ధనమూర్తి, పత్తిపాటి నాగరాజు, మల్లెపల్లి వీరబాబు, రెక్కల శాంబిరెడ్డి, ములకలపల్లి రాంబాబు, వీరన్న, సైదిరెడ్డి, సుందరయ్య, భిక్షం, కృష్ణమోహన్‌, హుస్సేన్‌, అశోక్‌, మట్టయ్య, రవీందర్‌, తదితరులు పాల్గొన్నారు.


నేరేడుచర్లలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

మలిదశ ఉద్యమకారుల నిరసన..

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బీఆర్‌ఎస్‌ నాయకులు శుక్రవారం హుజూర్‌నగర్‌ పట్టణంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్‌, అజయ్‌, నరసింహారావు, నగేష్‌, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్‌, ముల్కపల్లి రాంబాబు, రాము, మహేష్‌, వీరయ్య, సైదులు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు

చింతలపాలెంలో..

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని నిరసిస్తూ చింతలపాలెంలో బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటరెడ్డి, పి.శ్రీనివాస్‌, వి.వెంకట్‌, ఎం.నాగిరెడ్డి, జి.శివారెడ్డి, నరేష్‌, బాలాజీ, శ్రీనివాస్‌, సైదులు, వెంకటరెడ్డి, గోవిందు, హనుమంతరావు, శ్రీరామ్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నేరేడుచర్ల : మాజీ మంత్రి, బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని శాసనసభ బడ్జెట్‌ సమావేశాల నుంచి సస్పెండ్‌ చేయడానికి నిరసనగా శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, చెన్నబోయిన సైదులు, సైదిరెడ్డి, జయబాబు, మార్కండేయ, అనంత శ్రీరాం, పల్లెపంగ నాగరాజు, లింగయ్య, లచ్చిరెడ్డి, పిచ్చిరెడ్డి, శ్రీనివాసరావు, సుందరయ్య, లచ్చిరెడ్డి, రాములు, శ్రీనునాయక్‌, రాజేష్‌ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : బీఆర్‌ఎస్‌ పార్టీ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మండల బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మండల నాయకులు మన్నెం శ్రీనివాసరెడ్డి, కె.లక్ష్మీనరసింహరాజు, రామచంద్రయ్య, వెంకటరమణ, మట్టయ్య, శ్రీనివాసరెడ్డి, రంజాన్‌, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ నిరసన

పాలకవీడు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌ నాయకుడు పసుపులేటి సైదులు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌ సభ్యుడిని సస్పెండ్‌ చేయడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రామారావు, రవి, వేణు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట

గరిడేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరుబాట నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి యాకూబ్‌ తెలిపారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ కలమ్మ అధ్యక్షతన నిర్వహించిన జనరల్‌ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, శ్రీనివాస్‌, సోమయ్య, భిక్షం, వెంకటేశ్వర్లు, అర్జున్‌, రాయిరాల శ్రీనివాస్‌, మండవ నారాయణ, అంబటి భిక్షం, సైదిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

మునగాల : కాంగ్రెస్‌ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలోని కలకోవలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించారు. వరిపొలాలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మండవ వెంకటాద్రి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


మునగాల : కలకోవలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలిస్తున్న శ్రీరాములు

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

హుజూర్‌నగర్‌ : పట్టణంలో వాసవీ క్లబ్‌, వాసవీ వనిత క్లబ్‌ లెజెండ్‌ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్‌ రాచకొండ విజయలక్ష్మి పుట్టినరోజును శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, నిమ్మరసం పంపిణీ చేశారు. వాసవీ క్లబ్‌ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వాసవి క్లబ్‌ సభ్యులు కె.పాపారావు వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు, రామ్‌ నరేష్‌, వాసవి, వనిత క్లబ్‌ సభ్యులు పి.ఝాన్సీరాణి, టి.ప్రవళిక, లీలావతి, వెంకటలక్ష్మి, మౌనిక, అనూష, అపర్ణ, వెంకటేశ్వర్ల, శ్రీనివాసరావు, ప్రవీణ్‌, హరీష్‌, నరసింహారావు, రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.